


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




బుధవారం 30, అక్టోబర్ 2024 8 పేజీలు



# అపని తవ్వకాలు... ఆగని అక్రమాలు...!



- అధికారుల పర్యవేక్షణ లోపం.. అక్రమ వ్యాపారుల ఇష్టారాజ్యం
- ఆ ర్యాంపులో మూడంచెల భద్రత... నో ఎంట్రీ
- పినపాకలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తోలకాలు
- వందల ట్రాక్టర్లు, లారీలతో జోరుగా వ్యాపారం...
- ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం

మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) పినపాక నియోజకవర్గంలో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. అధికారుల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టుగా కనబడుతోంది. ఫలితంగా అక్రమ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి ఇప్పటికీ నుమారు ఆరేడు నెలలు కావస్తున్నా ఇసుక తవ్వకాలు, రవాణాపై నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించకపోవడంతో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. అనేక క్వారీల్లో ఇసుక తవ్వకాలు నిలిచిపోవడంతో భవన నిర్మాణ దారులు, గుత్తేదార్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వస్తోన్న ఇసుకను ఎక్కువ ధరకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ఇసుక దందా మూడు ట్రాక్టర్లు.. ఆరు లారీలు అన్న చందంగా విరాజిల్లుతున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల పరిధిలోని రామాంజవరం ర్యాంపు అక్రమార్కులకు వరంగా మారిందని వలువురు జిల్లా వానులు ఆరోపిస్తున్నారు.

2వ పేజీలో...



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ఇందిరా డెయిరీ..

- దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలి
- వ్యవసాయ ఆదాయంతో పాటు మరో ఆదాయ మార్గం కోసం ఇందిరా మహిళా డెయిరీ ప్రతి సభ్యురాలికి సబ్సిడీపై 2 పాడి పశువులు పంపిణీ
- ఇందిరా మహిళా డెయిరీ ద్వారా పాలతో నెలకు 25 కోట్ల సంపాదనకు అవకాశం
- మధిరలో ఇందిరా డెయిరీ లోగోను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

6లో

# సొసైటీ అక్రమాలపై విచారణ ఏది....?

- రాష్ట్ర రిజిస్టర్ కో- ఆపరేటివ్ సొసైటి కి ఫిర్యాదు చేసిన ప్రవీణ్
- కల్లూరు సొసైటి పై 51 ఎంక్వయిరీ వేయాలి
- అడ్డుకున్న అక్రమార్కులు వంత పాడుతున్న అధికారులు
- మౌనం వెనుక అధికారుల మతలబు ఏమిటి




7లో



# అపని తవ్వకాలు... ఆగని అక్రమాలు...!



నిత్యం ఈ ర్యాంపు నుంచి వందలాది లారీలు నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో పాటు ఎటువంటి అనుమతులు లేని జీరో ఇసుకను లోడ్ చేసుకొని భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ, ఖమ్మం తదితర ప్రాంతాలకు తరలిస్తూ నిత్యం లక్షలాది రూపాయలు మేర ఇసుక మాఫియా ముఠా ఆర్జిస్తున్నకానీ సంబంధిత అధికారులకు చలనం లేదని జిల్లా వాసులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఇసుక బుకింగ్ కోసం ఆన్లైన్ ద్వారా చెల్లింపులు చేసినప్పటికీ రామానుజవరం ర్యాంపు దగ్గర ఏర్పాటుచేసిసిన కౌంటర్ లో రూ. 4వేలు ఖచ్చితంగా చెల్లించాల్సి వస్తోందని లారీ డ్రైవర్లు సైతం ఆరోపిస్తున్నారు. కాగా అనుమతులు పొందిన చోట కాకుండా మరో చోట నుంచి జీరో ఇసుకను తరలిస్తున్నారనే ఆరోపణలు నేపథ్యంలో వాస్తవమేనని ఆధారాలతో సహా సేకరించడం విశేషం ఎటువంటి అనుమతులు లేని ఇసుకను పాల్వంచ చెక్ పోస్టు మీదుగా నిత్యం తరలిస్తూ... లక్షలాది రూపాయలు దండుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. బహిరంగంగా రామంజవరంలో బరితెగించి మరి ఇసుకను తోడేస్తున్నా కానీ సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఒక్కో లారీకి రూ. 4వేల చొప్పున అక్రమ వసూళ్లకు పాల్పడుతూ... ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా నంబంధిత రెవెన్యూ, మైనింగ్, రవాణాశాఖల అధికారులు మాత్రం పట్టినట్లుగా వ్యవహరించడం వెనుక నెలవారీ కమీషన్ల వ్యవహారం వల్ల నంబంధిత అధికారులు ఉదాసీనంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగా వినిపించడం విశేషం. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం సంభవిస్తుందని తెలుస్తోంది.

### బయ్యారం నిబంధనలు హుష్ కాకి :

కాగా, బయ్యారం ఇసుక ర్యాంపులో అక్రమ వసూళ్లతో పాటు మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తోడేస్తున్న సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులు కన్నెత్తి చూడటంలేదని ఆరోపణలున్నాయి. ప్రభుత్వ నిబంధన ప్రకారం తవ్వకాలు జరపాల్సి ఉండగా, సదరు నిర్వాహకులు ఇష్టానుసారంగా పెద్ద పెద్ద గోతులు పెట్టి అనుమతులు లేని జీరో ఇసుకను దర్జాగా తరలిస్తూ లక్షలాది రూపాయలు వెనకేసుకుంటోన్న ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్న నంబంధిత అధికారులు అసలు పట్టించుకోవడం ముమ్మాటికీ నెల వారీ మామూళ్ల మత్తేనని నియోజకవర్గ ప్రజలు స్థానికులు ఆరోపిస్తున్నారు. కాగా, ఒక్కో లారీ ఇసుకను నంబంధిత ఇసుక మాఫియా వ్యాపారులు నంబంధిత అధికారులతో చలనం లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ, మైనింగ్, రవాణాశాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి జిల్లా సరిహద్దులు దాటిపోతోన్న అక్రమ ఇసుకను అడ్డుకొని ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్న నిర్వాహకులపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానాను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వలువురు నియోజకవర్గ ప్రజలు ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

### ఈ ర్యాంపు వద్ద మూడంచెల భద్రత...ఇసుక మాఫియా బరితెగింపు :

మూడంచెల భద్రత అంటే ఏదో ప్రధాన మంత్రికో, ముఖ్యమంత్రికో భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు మనం విన్నాము కదా... కానీ ఇక్కడ నిజంగా అడుగడుగునా గడ్డాలు, మీసాలు పెంచుకొని ఒక ముఠా సభ్యులు తారాస పడతారు. మూడంచెల భద్రత ఏర్పాటు చేసి అటువైపు ఏ అధికారి అయినా... ఏ మీడియా రిపోర్టరైనా కానీ వెళ్లాలంటే సాహసం చేయాల్సిందే లేకపోతే ప్రాణాలు పోయినట్లేనని ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనా వీరి ఆగడాలు.. అక్రమాలు మితిమీరిపోతునాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫియా ఎంతలా బరితెగించిందంటే గోదావరి నదీలో నుంచి పడవలతో ఇసుక ఒడ్డుకు తెప్పిస్తోంది. ట్రాక్టర్లలో యథేచ్ఛగా తరలించి సొమ్ము చేసుకుంటోంది. ఇదేంటని ప్రశ్నించిన స్థానికులు, మీడియా వారిపై ఎదురుదాడికి తిరుగుతోంది. దురుసుగా వ్యవహరించి భయభ్రాంతులకు గురిచేస్తోంది. చర్యలు తీసుకోవలసిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం





మెగా రక్తదాన శిబిరంలో టౌన్ వర్తక సంఘం

అధ్యక్షుడు రేగురి హనుమంతరావు రక్తదానం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు లో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వర్తక సంఘం టౌన్ అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో 40 మంది వర్తక సంఘం తరపున రక్తదానం అందించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న వర్తక సంఘం టౌన్ అధ్యక్షుడు రేగూరి రక్తదానం చేసి కమిషనర్ ఆఫ్ పోలీస్ అధికారితో సర్టిఫికెట్ అందుకున్నారు. అధికారి రేగూరిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రక్తదానం చేయటం, అనేకమందితో చేయించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వర్తక సంఘం తరపున రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తం అందించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. రక్తదానం చేసేందుకు అవకాశం కల్పించిన పోలీస్ శాఖ అధికారులకు అభినందన తెలిపారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆర్యవైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగుబండి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్, ఎర్ర నాగేశ్వరరావు, మాటూరీ సుబ్రహ్మణ్యం, దోసపాటి అచ్యుత్రామయ్య, ఓరుగంటి నారాయణరావు, కొత్తా సోమశేఖర్, రాయపూడి రాజేష్, చింతకింద శ్రీను, వర్తక సంఘ సభ్యులు గుమస్తాలు తదితరులు ఉన్నారు.

# నేడు ఉభయ జిల్లాల్లో ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన



**ఖమ్మం సూర్య బ్యూరో:** ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి నేడు బుధవారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించనున్నారు. తొలుత మధ్యాహ్నం 3గంటల నుంచి సాయత్రం 4గంటల వరకు నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని నివాసంలో అందుబాటులో ఉంటారు. ప్రజలు, పార్టీ నాయకులు, శ్రేణులను కలుసుకుంటారు. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు బయల్దేరి వెళతారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపీ హాజరై తిలకిస్తారు.

# మహిళా కార్మికుల, ఉద్యోగుల పని స్థలాల్లో భద్రత కల్పించాలి

### మహిళా ఘటనలపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి : ఐఎఫ్‌టియూ



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** గత రెండు నెలల కిందట కలకత్తాలోని ఆర్ జె కార్ హాస్పిటల్ లో జరిగిన అభయ ఘటనపై సుప్రీంకోర్టు సిబిఐ లు సౌజన్యం చూస్తున్నాయని దోషులను శిక్షించకుండా కాపాడే మార్గం ఎంచుకుంటున్నాయని దీనిని ఖండిస్తూ భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్ఎస్సి కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పాల్వంచలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రైనీ నర్స్ లు, వర్కర్స్ లతో ప్రచారం నిర్వహించడం జరిగింది. అనంతరం పాల్వంచ ఏరియా సహాయ కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ మానవత దృక్పథంతో రోగులకు సేవ చేయాలని ఉద్దేశంతో వైద్య వృత్తిని నమ్ముకుని సేవ చేస్తున్న అభయ పై కొంతమంది యజమాన్యం వారి దోపిడీని ఎక్కడ బయటపెడుతుందని భయంతో అత్యాచారం చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆ ఘటనకు కారకుడైన ప్రిన్సిపల్ ని మరి కొంతమందిని వదిలిపెట్టి అక్కడ ఉండే ఒక మందు తాగే యువకుడిని కేసులో ఇరికించి చేతులు దులిపేసుకోవాలని చూస్తుందని వారన్నారు. ఈ ఘటన మరవకముందే కేరళ, అయోధ్య లాంటి ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులపై కూడా అత్యాచారాలు దాడులు చేస్తూ హత్య చేస్తున్నారని వీటిని దృష్టిలో పెట్టుకొని సుప్రీంకోర్టు పనిచేస్తున్న పని ప్రదేశంలో మహిళలకు రక్షణ కల్పించాలని ఒక చట్టం తీసుకురావాలని ఐఎఫ్టియుగా కోరుతున్నామన్నారు. అలాగే అభయ ఘటనలో దోషులైన వారిపై సిబిఐ సత్వరమే విచారణ చేసి సుప్రీంకోర్టుకు ఇచ్చి దోషులకు శిక్ష పడే విధంగా చేయాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు అన్నారు. కార్మిక మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా సహాయ కార్యదర్శి మంకెన వెంకటేశ్వర్లు, వర్కర్స్, ట్రైనీ నర్సులు పాల్గొన్నారు.

# రొయ్యల కుమార్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలు..




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలోని అర్బన్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు రొయ్యల కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి పొంగిలేటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పొంగిలేటి అభిమానులు ఒకరిని ఒకరు అలింగనం చేసుకొని పొంగులేటి పుట్టినరోజును పండుగ లా జరుపుకున్నారు.

# పాఠశాలకు రూ 10 వేలు నగదు వితరణ..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆ గ్రామ పూర్వ విద్యార్థి నీలం వెంకటేశ్వర్లు (రిటైర్డ్ ఈఈ) పాఠశాల శాశ్వత సంక్షేమ నిధి కి రూ 10 వేలు వితరణ చేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంగోతు వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీలం వెంకటేశ్వర్లు గతంలో కూడా పూర్వ విద్యార్థులు షేక్ బురాన్, సుగ్గల నరసింహారావు, బాణావత్ సీతారాములు తో కలిసి 2023- 24, విద్యా సంవత్సరం 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు జనవరి నుండి మార్చి బోర్డ్ పరీక్షల వరకు ప్రతిరోజు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారన్నారు. వీటితోపాటు గతంలో రూ 4 వేలు శాశ్వత నిధికి అందజేశారన్నారు. వారి సేవ గుణాన్ని అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 1979- 2020 వరకు పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పూర్వ స్నేహితుల అసోసియేషన్ ఏర్పాటు చేసుకున్నారని వారందరూ కలిసి పాఠశాల అభివృద్ధి సంక్షేమానికి ఆర్థికంగా సహాయం చేస్తారన్నారు. పాఠశాలకు చేయూత అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న పూర్వ విద్యార్థి జంగాల శ్రీను కు పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# కారులో వచ్చారు బీర్ బాటిల్లతో దాడి చేశారు



### విలేఖరి పై దాడి చేసిన ఆ ముగ్గురిపై చర్యలు తీసుకోండి

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మీడియా మిత్రులు

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** బండారి గూడెంలో టెన్ టీవీ రిపోర్టర్ , ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తూ తుంగల రాముని మణుగూరు మండలానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆదివారం రాత్రి దాడి చేశారు. ఈ విషయంపై బాధితుడు రాము తోటి పాత్రికేయ మిత్రులతో కలిసి సోమవారం మణుగూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే రాము బండారుగూడెం సెంటర్లో గోల్డ్ షాప్ సమీపంలో తన ఫోటో స్టూడియో లో పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో తన స్నేహితుడు కలవడంతో మాట్లాడుతుండగా టిఎస్ 28 ఎన్ 9045 బెలూన్ కారును అతివేగంగా నడిపి సడన్ బ్రేక్ వేయడంతో అధికంగా మద్యం సేవించి మత్తులో ఉన్నటువంటి ఆ విషయంపై వారిని మందలించగా తాగిన మైకంలో వారు వివాదానికి దిగి ఆ కారులో ప్రయాణిస్తున్న గుగులోత్ చంద్రశేఖర్, సింగరేణిలో ఉద్యోగివిజయ్, స్వాతిక్ ఆ ముగ్గురు కలిసి వెనుక నుండి వచ్చి కారులో ఉన్నటువంటి బీర్ బాటిల్ తీసుకొని తనను అనుమానుషంగా, తలపై, పుట్టలో వారి ఇష్టానుసారంగా కొట్టడం జరిగిందని , వెంటనే తన స్నేహితుడి ఆసుపత్రికి వెళ్లానని కొద్ది నిమిషాలకే విజయ్ స్వాతి హాస్పిటల్ కి వచ్చి నన్ను చంపుతానని బెదిరించారని వారి వల్ల తనకు ప్రాణ భయం ఉందని గతంలో వారు ఓ పత్రిక మిత్రుని ఇంటికి వెళ్లి దాడి చేశారని ఆయన ఫిర్యాదులు పేర్కొన్నారు. పోలీస్ అధికారులుజరిగిన దాడిని విచారణ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుని తగిన శిక్ష విధించాలని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పోలీస్ అధికారులను కోరారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు, సూర్య (మేజర్న్యూస్ )–** గ్రామాలను అభివద్ధి చేయడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండలంలో మంగళవారం ఎమ్మెల్యే పాయం విస్తృతంగా పర్యటించారు. మండల పరిధిలోని కృష్ణసాగర్ బత్తులనగర్, రామాపురం, ముసలి మడుగు పంచాయతీల్లో రూ. 25లక్ష లతో ఐదు రోడ్లు నిర్మించగా వాటిని లాంఛనంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రహదారులు అనేవి లేకుండా వాటిని సీసీ రోడ్లుగా మార్చడం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ఆ నిధులతో ప్రతి గ్రామంలో సీసీ రోడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. అనంతరం కృష్ణసాగర్ ఎస్సీ కాలనీలో కొమరం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, పీఆర్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ చారి, ఏపీఎం నాగార్జున, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ , మండల నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, కైపు లక్ష్మినారా యణరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, బాదం నాగిరెడ్డి, చక్రవర్తి, ఇంగువ రమేష్, మహిమూదా?న్, బెల్లం కొండ వాసుదేవరావు, పంచాయతీ కార్యద ర్శులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** ప్రపంచానికి మొట్టమొదటిగా ఆయుర్వేదాన్ని,ప్రాచీన వైద్య విధానాన్ని అందించిన వ్యక్తి దివ్య వైద్యుడు ధన్వంతరి జయంతి సందర్భంగా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 29వ తేదీన జాతీయ ఆయుర్వేద దినోత్సవం జరుగుతున్నట్లు వైద్యాధికారి తెలిపారు. మంగళవారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆయుష్ విభాగం వైద్యాధికారిణి డాక్టర్ విజయశ్రీ ఆధ్వర్యంలో వైద్య బృందం టేకులపల్లి లోని ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఆయుర్వేదిక వైద్య విధాన ప్రాశస్త్యం గురించి అవగాహన కల్పించడం తో పాటు, వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. 5000 సంవత్సరాల కంటే ముందరే కనుక్కున్న ఈ ఆయుర్వేదిక వైద్య విధానం భారతీయుల అమూల్యమైన సొత్తు అని భారతదేశ సాంప్రదాయ వైద్య విధానాలైన ఆయుర్వేదం, పంచకర్మ, యోగా, ధ్యానం,మసాజ్ ఆక్యుపంచర్ మొదలగు వాటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని ఈ వైద్య విధానాన్ని అవలంబించి, చక్కటి ఆరోగ్య కరమైన జీవితాన్ని పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిశాంత్ కృష్ణవా, ఫార్మసిస్ట్ రజిత, స్వప్న విజయ, భవాని ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేఓసి టిప్పర్ డ్రైవర్ల చర్చలు సఫలం, కుదిరిన వేతన ఒప్పందం : టియుసిఐ





**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)–** ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో టేకులపల్లి మండలం కోయగూడెం ఓసి నుంచి టిప్పర్ల ద్వారా బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతన ఒప్పందం జరిగింది. వేతన ఒప్పందంపై ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంగళవారం చర్చలు జరిగాయి. ఈ చర్చలలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ, టిప్పర్ అసోసియేషన్ యాజమాన్యంతో చర్చలు జరిగాయి. ఈ చర్చలలో కార్మికుల వేతనాలు రూ 550,లు ఉండగా రూ 610 లు పెంచి డ్రైవరు రోజు జీతంకు ఒప్పందం కుదిరింది. షెడ్డు బేటా, కలిపి రోజు జీతం మీద ఇప్పుడు అదనంగా మాస్టర్ కు అన్నీ కలిపి రూ 110 లు పెరిగాయి. గతంలో ఎన్నటి లేని విధంగా కేఓసిలో ఈసారి జీతం పెరుగుదల కానివ్వండి ఇతర ఆలయన్స్ కానివ్వండి సమ్మెలు లేకుండా పలుదపాలు చర్చలు లేకుండా మొదటి దశ చర్చల్లోనే ఈ ఒప్పందం మంచి ఒప్పందమని డ్రైవర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ చర్చలలో టిప్పర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కోరం సురేందర్, అధ్యక్షులు, ఎన్ నరసింహారావు, బాడీ లారీ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ మౌలానా, కార్యదర్శి వెంకట్, బాలకృష్ణ, రవి,మోహన్, యూనియన్ ప్రతినిధులు టియుసిఐ, జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, మోటార్ వర్కర్ సీనియర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాయం వెంకన్న, ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా నాయకులు రేస్ బోస్, వేముల గురునాథం, డ్రైవర్ యూనియన్ నాయకులు మధార్, చింటూ వీరభద్రం రాజేష్, రాజా, ఈసం చంటి, తదితరలు డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు దీపావళి సంబురాలు




**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి సంబరాలు మంగళవారం నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. తోలుత దీపాలు వెలిగించి ,పసుపు, కుంకుమ, పూల తో సంప్రదాయ రీతిలో పూజ నిర్వహించారు. విద్యార్థులు క్రాకర్స్ కాల్చి దీపావళి సంబరాలు చేసుకున్నారన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. హెచ్.ఎం, ఎం. జ్యోతిరాణి, సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్లు పద్మ, నీరజా షారోన్,ఇండియన్ స్కాట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, ఏం.డి.ఏం వర్కర్లు సరోజా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ భూ నిర్వాసితులతో సమావేశమైన డిప్యూటీ కలెక్టర్ కాశయ్య

### ఎకరాకు రూ 13లక్షల 50 వేలు నష్టపరిహారం ఇస్తామని ప్రకటన

### రూ 25 లక్షలు ఇవ్వాలని రైతుల ప్రతిపాదన

### అర్ధాంతరంగా ముగిసిన సమావేశం




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ వినోబా నగర్,ఏన్కూర్ లింకు కెనాల్ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులతో భూ సేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జక్కంపోడి కాశయ్య జూలూరుపాడు పంచాయతీ కార్యాలయ ఆవరణంలో సమావేశం అయ్యారు. జూలూరుపాడు, వినోభనగర్ గ్రామాల నుంచి కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన 31 మంది రైతులు హాజరయ్యారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య మాట్లాడుతూ జూలూరుపాడు రెవిన్యూ పరిధిలో 28 ఎకరాల 7 గుంటలు, పాపకొల్లు రెవిన్యూ 1ఎకరం 7 గుంటలు, మొత్తం 29 ఎకరాల 14 గుంటల భూమిని రైతులు కోల్పోవడం జరిగిందని తెలిపారు. ఏన్కూర్ లింక్ కెనాల్ కాలువ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు ఒక ఎకరాకు రూ 13 లక్షల 50 వేలలను ప్రభుత్వం నష్టపరిహారంగా చెల్లిస్తుందని తెలిపారు. దీంతో రైతులు ఒకింత అసహనానికి గురై భూ సేకరణ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ గ్రామంలో పర్యటించిన సందర్భంగా భూ నిర్వాసితులకు ఎకరాకు రూ 20 లక్షలు నష్టపరిహారాన్ని రైతులకు అందిస్తామని తెలిపారని అధికారులకు వివరించారు. అలా జరగకుండా ఇప్పుడు ప్రభుత్వం రూ 13 లక్షల 50 వేలు ఇస్తామనడం భావ్యం కాదని, ప్రస్తుత మార్కెట్ విలువ ఆధారంగా లింక్ కెనాల్ కు భూమి కోల్పోయిన తమకు ఒక ఎకరాకు రూ 25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ప్రతిపాదన చేస్తూ అధికారులకు వినతిపత్రం అందచేసారు. దింతో ఒకింత గందరగోళం ఏర్పడి సమావేశం అర్ధాంతరంగా నిలిచిపోయింది. ఈ కార్యక్రమంలో డిటి భరణి బాబు, సీతారామ ఇరిగేషన్ ప్రాజెక్టు డిఈ చంద్రశేఖర్, జేఈ సాగర్, ఎఫ్ఆర్వో ప్రసాద్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువకులకు వాలీబాల్ కిట్‌ను అందజేసిన పోలీసులు




**పినపాక, సూర్య (మేజర్ న్యూస్) –** గిరిజన యువత క్రీడలపై మక్కువ చూపాలని ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. పినపాక మండలంలోని సుందరయ్య నగర్, ఎర్రగుంట ఆదివాసి యువకులకు వాలీబాల్ కిట్ ను ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజ్ కుమార్ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ యువత ప్రక్కదోవ పట్టకుండా ఆటలపై మక్కువ పెంచుకోవాలని తెలిపారు. ఆటలు ఆడటం వలన శరీర దృఢత్వం, మానసిక ఉత్సాహం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, ఆదివాసీ యువత పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**రూ. 26 కోట్ల వ్యయంతో రోడ్డు పనులు**

**ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**





**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** ప్రజల శ్రేయస్సు, అభివృద్ధి ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఅన్నారు. ముందుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండలంలో రూ. 26 కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ ,పటిష్ట పనులకు శంకుస్థాపన చేశారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు రోడ్లు, భవనాల శాఖచే 11 కిలోమీటర్ల రహదారి విస్తరణ, పటిష్ట పనులు 26 కోట్లతో చేపట్టడం జరిగిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో పర్యటించి ఎం.డి.ఆర్. ప్లాన్ నిధులు 26 కోట్ల అంచనా వ్యయంతో రావినూతల నుండి ప్రొద్దుటూరు వరకు ఆర్ అండ్ బి రహదారి పటిష్ట, విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనకల్ మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రజా ప్రభుత్వం అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం చేపడుతుందన్నారు. రావినూతల నుంచి పొద్దుటూరు వరకు 26 కోట్లతో చేపట్టిన రెండు లైన్ల రోడ్డు విస్తరణ, పటిష్ట పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ ఈ హేమలత, ఆర్ అండ్ బి ఈఈ ధ్యానేశ్వర్, కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్, సిడిపిఓ బాలా త్రిపుర సుందరి, బోనకల్ తహసీల్దార్ పున్నం చందర్, ట్రాన్స్కో డిఈఈ శ్రీనివాసులు, ఎంపీడీఓ ఆర్ శ్రీదేవి, పలు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి..







**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలి**

**పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేసిన మంత్రి**

**ఖమ్మం, రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పాఠశాలల అదనపు తరగతి గదుల నిర్మాణాలకు శంఖుస్థాపన చేసిన మంత్రి విద్య పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, అధికారం లోకి వచ్చిన రెండు నెలల్లోనే 637 కోట్ల రూపాయలు ఖర్చు చేసి, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహకల్ప కాలనీ, బారుగూడెం గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో రూ. 13.50 లక్షల చొప్పున నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. గోళ్లపాడు గ్రామంలో ఖమ్మం రూరల్ మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, 10వ తరగతులు చదువుతున్న బాలికలకు పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేటు కు దీటుగా తీర్చిదిద్దామన్నారు. అన్ని వసతులతో పాటు, ఇంగ్లీష్ మీడియం బోధన చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న చిన్నచూపు పోయేలా టీచర్లు, అధికారులు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కల్గించాలన్నారు. మీ కుమారుడు, మనవడి చదువుపై ఎలాగైతే శ్రద్ధ తీసుకుంటారో, అలా ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ తీసుకోవాలన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా పాలేరు నియోజకవర్గ ప్రతి మండలానికి ఒక హైస్కూల్ లో పూర్తి స్థాయిలో సైన్స్ ల్యాబ్ ఏర్పాటుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటికి ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి విద్యార్థితో ప్రతిభ దాగివుంటుందని, ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో ఏర్పాటుచేసినదని, దీని మూడు శాఖలు మధిర, హుజురాబాద్, ఆదిలాబాద్ లలో ఏర్పాటు అవుతాయని, త్వరలో పాలేరులో కూడా దీని శాఖ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి అన్నారు. పిఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం బాలికలకు సైకిళ్ల పంపిణీ చేస్తామని, ఈ సంవత్సరం 7వ త్వరగతి చదివే విద్యార్థిని వచ్చే సంవత్సరం 8వ తరగతిలో చేరగానే సైకిల్ అందజేస్తామని మంత్రి తెలిపారు. ఇంటి దగ్గర అమ్మా, నాన్నలు ఎంతో కష్టపడి చదివిస్తారని, పిల్లలు బాగుగా చదువుకొని, వారి ఆశలు నెరవేర్చాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ బాబు, ఖమ్మం రూరల్ మండల ఎంపిడిఓ కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, ఎంఇఓ శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్నవడ్లు పండించిన ప్రతి రైతుకు కింటాకు రూ.500 బోనస్ రాష్ట ప్రభుత్వం ఇస్తుంది

**పంటను అమ్మేటప్పుడు దళారుల ను నమ్మి మోసపోవద్దు**

**ఐకెపి కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** మండలంలో మంగళవారం తుంబురు, గంగారం, కాకర్లపల్లి, వేంసూర్ మండలంలో చోడవరం తదితర గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ, రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అమలు చేసి తీరుతుందని అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. చిన్నచిన్న సాంకేతిక కారణాలతో రైతు రుణమాఫీలో జాప్యం జరుగుతుందని, త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని, అర్హత గల ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని పేర్కొన్నారు. విడతల వారీగా నియోజకవర్గానికి 4 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఆమె తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సన్నవడ్లు పండించిన ప్రతి రైతుకు కింటాకు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆమె అన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. గ్రామాల్లో రైతులు పంటలు అమ్మేటప్పుడు దళారుల ను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. పలు సొసైటీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి తహసీల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీఓ ఆర్.చిన్న నాగేశ్వరరావు, ఏపీఎం బాబురావు, సొసైటీ అధ్యక్షులు చెలుకూరి కృష్ణమూర్తి, గంగారం ఎంపీటీసీ మందపాటి చిట్టి నాయన, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ గా పదోన్నతి పొందిన కూసుమంచి ఏ ఎస్ ఐ

**బసవ కృష్ణప్రసాదరావు...**



**కూసుమంచి సూర్యా మేజర్ న్యూస్ :** 1984 సంవత్సరంలో కానిస్టేబుల్ గా, పోలీస్ డిపార్ట్మెంట్లో జాయిన్ అయి 40 సంవత్సరముల సర్వీసు పూర్తిచేసి అంచలంచెలుగా ఎదిగి ఎస్ ఐ గా ప్రమోషన్ పొందినారు. 25సంవత్సరాలు కానిస్టేబుల్ గా, 8సంవత్సరాలు హెడ్ కానిస్టేబుల్ గా,7 సంవత్సరాలు %ూూ×% గా,ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేశారు.3 సంవత్సరాలుగా, కూసుమంచి పోలీస్ స్టేషన్లో %ూూ×% గా పని చేస్తూ ఎస్సైగా పదోన్నతి పొంది వరంగల్ జిల్లాకు బదిలీ అయినారు.ఎస్ ఐ గా ప్రమోషన్ పొందిన బసవ కృష్ణ ప్రసాద్ రావు కూసుమంచి సి ఐ సంజీవ్, ఎస్ ఐ నాగరాజు కూసుమంచి సిబ్బంది స్నేహితులు,, కూసుమంచి మండల ప్రజలు అభినందనలు తెలిపారు.

# దీపావళి కానుకగా మహిళలకు చీరలు అందించిన ఎస్కే గౌసుద్దీన్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి (కారేపల్లి అక్టోబర్ 29) మండలం గ్రామపంచాయతీ బీసీ కాలనీలో బిఆర్ ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ మంగళవారం ముతాలు వారిగా 50 కుటుంబాల మహిళలకు దీపావళి కానుకగా చీరలు అందజేశారు.ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మహిళలతో మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా కల్పించారు.దీపావళి పండుగ సందర్భంగా 50 కుటుంబాలకు చీరలు అందించిన గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖలీలూల ఖాన్ సద్దాం హుస్సేన్ షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేలపై కూర్చని నిరసన తెలిపిన ఏఈవోలు

**సస్పెండ్ చేసిన ఏఈవోలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలి**

**సంఘం జిల్లా నాయకులు అవినాష్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** వ్యవసాయ విస్తీరణాధికారుల సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలోని రైతు వేధికలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న ఏఈవో లు నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు అవినాష్ మాట్లాడుతూ...ఇటీవల సస్పెండ్ చేసిన ఏఈవో లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని అన్నారు. డిజిటల్ పంటల సర్వే మూడు రోజుల చేసిన తరువాత వాటిలోని ఇబ్బందులు గురించి చర్చిస్తామని చెప్పి సర్వే చేయించారని పేర్కొన్నారు. కానీ నేటి వరకు సమస్యల పై చర్చించేందుకు యూనియన్ ప్రతినిధులను పిలవలేదని అన్నారు. ఏఈవోల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఈవో లు బీ.శిరీషా. అరవింద్,శశిరేఖ.సాయి నిఖిల,నవీన్,ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు..

## కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 29 :** కల్లూరు ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజాదేవి ప్రభాకర్ చౌదరీ లు లాంఛనంగా ప్రారంభించారు అందులో భాగంగా జిడిపి పల్లి రాయపూర్ గ్రామాలలో కూడా ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు ఈ సందర్భంగా నేరజాదేవి ప్రభాకర్ చౌదరీ లు పిఎసిఎస్ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావులు మీడియాతో మాట్లాడుతూ మద్దతు ధర పొందే లా రైతులు తమ ధాన్యాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన దాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని వారు కోరారు దిగుబడి అయిన ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం లేకుండా చూసుకోవాలని రైతులకు వారు సూచించారు అంతేకాకుండా దళారుల చేతిలో మోసపోవద్దని రైతులు తమ ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తరలించాలని వారు కోరారు రైతన్నలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ మహిళ చైర్మన్ భాగం నీరజా దేవి ప్రభాకర్ చౌదరిలు పి ఎస్ సి ఎస్ అధ్యక్షులు బోబో లు లక్ష్మణరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చంద్రరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి ఎమ్మార్వో పులి సాంబశివుడు వ్యవసాయ విస్తరణ అధికారిణి యం రూప ఏఎంసి డైరెక్టర్లు దొడ్డపనేని శ్రీనివాసరావు పోట్రు అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ఇందిరా డెయిరీ





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మహిళలు ఆర్థికంగా బలోపేతం చెంది, దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం స్థానిక రెడ్డి గార్డెన్స్ లో ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ మహిళల చేత పాల వ్యాపారం చేయించేందుకు ఇందిరా మహిళా డెయిరీని ఏర్పాటు చేయాలనే ఆకాంక్ష నేడు నెరవేరుతుందని అన్నారు. గతంలో ఆహార ధాన్యాలు దొరకకపోవడం వల్ల దేశంలో కోట్ల మంది ప్రజలు ఆకలితో మరణించారని, దీనిని గమనించిన దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారని, ఆయన వేసిన పునాదులతో అనేక నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించుకున్నామని, దీని వల్ల నేడు మనకు సరిపోయే ఆహార ధాన్యలే కాకుండా ప్రపంచానికి ఎగుమతి చేసే స్థాయికి మన దేశం ఎదిగిందని గుర్తు చేశారు.వ్యవసాయ ఆదాయానికి తోడు పాడి రైతుల ఆదాయం జత చేస్తే కుటుంబాలు మరింత నిలదొక్కుకుంటాయనే ఆలోచనతో ఇందిరా మహిళా డెయిరీను 2013 లో రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతం వ్యవసాయా ధారిత జీవనం తప్ప మరో మార్గం లేదని, దీనిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టి సారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కుటుంబంలో తండ్రి వ్యవసాయం ద్వారా ఆదాయం సమకూరిస్తే, తల్లి పాడి పశువుల ద్వారా కొంత ఆదాయం సంపాదించి కుటుంబం మెరుగైన జీవనం సాగించేందుకు సహాయపడుతుందన్నారుఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్నె, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోవాలనే కలతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు కోసం 9.5 ఎకరాల స్థలం సేకరించి భూమి పూజ కూడా చేసామని, ప్రత్యేక రాష్ట్ర విభజన ఉద్యమాలు, గత ప్రభుత్వం మహిళల పట్ల ఆలోచన లేకుండా ఈ డెయిరీనీ పక్కన పడేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆపడంతో పాటు మహిళల 500 రూపాయల తినేసారని గతంలో తప్పుడు ప్రచారాలు కూడా చేశారని, మహిళలు ఇచ్చిన డిపాజిట్ సొమ్ము ఎవరు కొట్టేయకుండా జాగ్రత్తగా కాపు కాయడం జరిగిందని, నేడు దాదాపు 40 లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే మొదటి సమావేశం ఇందిరా మహిళా డెయిరీ పైనే నిర్వహించామని అన్నారు. 20 వేల మహిళలు ఇందిరా మహిళా డెయిరీలో సభ్యులుగా ఉన్నారని, వీరికి తల రెండు పాడి పశువులు అందిస్తామని, దీని ద్వారా రోజూ దాదాపు 2 లక్షల 40 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, నెలకు 25 కోట్లకు పైగా మహిళలు సంపాదించే అవకాశం ఉందని అన్నారు.



పాలు మాత్రమే కాకుండా మజ్జిగ, నెయ్యి, వెన్నె, స్వీట్స్ అమ్మకాలు కూడా కలిపితే సంవత్సరానికి ఇందిరా మహిళా డెయిరీ టర్నోవర్ 500 కోట్లు దాటుతుందని అన్నారు. దేశం మొత్తం ఇందిర మహిళా డెయిరీ వైపు చూసేలా అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో ఉన్న బిడ్డ చదువుకోవాలని, కుటుంబ అవసరాల కోసం ఎవరి దిక్కు చూసే పరిస్థితి రావద్దని, ఇతరులకు సాయం చేసే దిశగా కుటుంబాలు ఎదగాలని, ఆ దిశగా ఇందిరా మహిళా డైరీ విజయం సాధించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. ప్రజల ఆశీర్వాదంతో గత ప్రభుత్వం పెట్టిన ఆర్థిక ఇబ్బందులను సైతం అధిగమిస్తున్నా మని, గతంలో చేసిన అప్పుల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని, ఈ భారం అధికంగా ఉన్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని, దసరా నాడు బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ ను ప్రారంభించామని, దీపావళి సందర్భంగా ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరణ చేశామని అన్నారు. దేశంలో మరే డెయిరీ సాధించని లక్ష్యాలను ఇందిరా మహిళా డెయిరీ విజయాలు సాధించాలని, అమూల్ డైరీ, విజయ డెయిరీ, హెరిటేజ్ డెయిరీలను మించి మనం వ్యాపారం చేయాలని, ఆ రోజు కూడా వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీలో పాల ఉత్పత్తి నుంచి విక్రయం వరకు మహిళలే ఉండేలా కార్యాచరణ తయారు చేశామని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశామని, 5 మండలాల్లోనీ నిరుద్యోగ యువతకు పశువుల దాణా తయారీ, ప్యాకింగ్ సరఫరా యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. పశువులకు అవసరమైన దాన, పచ్చి గడ్డి ఇంటి దగ్గరికి వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.మధిర అసెంబ్లీ నియోజకవర్గంలోని 5 మండలాల్లోని అన్ని గ్రామాలలో పాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటున్నామని, అవసరమైన యంత్రాలు ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ప్రతి పాల సేకరణ కేంద్రం నుండి మండల కేంద్రంలో ఉన్న బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ కు పాలు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని, అవి పూర్తయిన తర్వాత ప్రతి మండలం నుంచి దాదాపు 5 వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని అన్నారు. 48 గంటల వ్యవధిలో పాడి రైతుల ఖాతాలలో నగదు బదిలీ జరిగేలా కార్యాచరణ తయారు చేస్తున్నామని అన్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భవిష్యత్తులో ఇందిరా మహిళా డెయిరీ బ్రాండ్ పేరుతో పాలు విక్రయించేందుకు అవసరమైన ప్లాంట్ నిర్మాణానికి స్థలం ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం మండల స్థాయిలో చేయాల్సిన ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షిస్తున్నారని, త్వరలోనే రాష్ట్ర స్థాయి అధికారులు వచ్చి మహిళ డెయిరికి అవసరమైన సహాయ, సహకారాలు అందజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, డిఆర్డీవో, సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్, ఇందిరా మహిళా డెయిరీ చైర్మన్ అన్నపూర్ణ, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ జగన్‌కు నివాళులర్పించిన మంత్రులు తుమ్మల పొంగులేటి





**ఖమ్మం సూర్య ప్రతినిధి :** సోమవారం హైదరాబాదులో గుండెపోటుతో మరణించిన ఖమ్మం నగరపాలక సంస్థ మూడవ డివిజన్ బల్లేపల్లి కార్పొరేటర్ మలీదు జగన్మోహన్ రావు భౌతిక కాయాన్ని మంగళవారం ఆయన నివాసంలో సందర్శించిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు. సంయుక్తంగా నివాళు లర్పించారు. అలాగే ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య, పలువురు కార్పొరేటర్లు నాయకులు జగన్ కు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

## వేంసూరు తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

### మౌన పోరాట దీక్ష కు దిగిన జర్నలిస్టులు

### ఫిర్యాదు చేసి మూడు రోజులు గడుస్తున్న పట్టించుకోని పోలీసులు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** తహసిల్దార్ ను సస్పెండ్ చేయాలని వేంసూరు మండల కేంద్రంలో మౌన పోరాట దీక్షకు సత్తుపల్లి జర్నలిస్టులు చేపట్టినారు. వేంసూర్ మండల తహసీల్దార్ జర్నలిస్టు లపై దురుసుగా ప్రవర్తించిన తహశీల్దారు పై చర్యలు తీసుకోని జిల్లా అధికారులు వివరణ కోసం కార్యాలయానికి వెళ్లిన జర్నలిస్టు లపై వేంసూర్ మండల తహసీల్దార్ దురుసుగా ప్రవర్తించి అక్రిడేషన్ కార్డులు గుంజుకొని అవమాన పరిచి 03 రోజులు గడుస్తున్న నేటికీ తహశీల్దార్ పై చర్యలు తీసుకోక పోవడం చాలా బాధాకరం అని సత్తుపల్లి జర్నలిస్టులు ఆరోపించారు తహశిల్దార్ పై చర్యలు తీసుకోవాలంటూ మౌన పోరాట దీక్షను కొనసాగింపు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జెమిని సతీష్ ,బివి రామారావ్, ఐ శీను ,ఆర్కే, గురవయ్య ,రామకృష్ణ ,ఆనంద్ ,రాంబాబు పాల్గొన్నారు.

# జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యం

### జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకెళ్తాం

### వారం రోజుల వ్యవధిలో సభ్యత్వాల జారీ పక్రియను పూర్తి చేయాలి

### ఏకతాటిపైకి వచ్చిన మూడు జర్నలిస్టు యూనియన్ల సంయుక్త ప్రకటన



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** ఖమ్మం నియోజకవర్గంలో అర్హులైన జర్నలిస్టులందరికి వీలైనంత తొందరగా ఇళ్ళ స్థలాలు దక్కడమే ఏకైక లక్ష్యమని ,ఈ లక్ష్యసాధన కోసం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల సహకారంతో ముందుకు సాగాలని మంగళవారం ఖమ్మం నగరంలో జరిగిన మూడు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ల సంయుక్త సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.ఇప్పటికే ఇళ్ళ స్థలాల పక్రియ అలస్యం అయ్యిందని ,దీపావళీ అనంతరం ఈ పక్రియ మరింత వేగిరపర్చేందుకు మూడు యూనియన్లు స్థంభాద్రి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి సంపూర్ణ సహకారం అందించాలని నిర్ణయం తీసుకుంది.పదవులు ముఖ్యం కాదనీ,జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు దక్కడమే తక్షణ కర్తవ్యంగా ముందుకు సాగాలని సమావేశం అభిప్రాయపడింది. ఖమ్మం నగరంలో టి ఎన్ జివో కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశానికి ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు జర్నలిస్టు యూనియన్ ప్రతినిధులు హాజరయ్యారు.సుధీర్ఘ చర్చల అనంతరం అర్హులైన జర్నలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు దక్కేందుకు హౌజింగ్ సోసైటితో కలిసి కార్యచరణలోకి దిగాలని సమావేశం అభిప్రాయపడింది.ఇందుకుగాను జిల్లాకు చెందిన డిప్యూటి ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ తోపాటు రాష్ట్ర రెవెన్యూ,సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులను, జిల్లా కలెక్టర్ ను , సంబంధిత అధికారులను మూడు జర్నలిస్ట్ సంఘాల కు చెందిన 9మంది మంది స్టీరింగ్ కమిటి సభ్యులు ,హౌజింగ్ సోసైటి బాధ్యులు ఉమ్మడిగా కలిసి జర్జలిస్టులందరికి సత్వరమే ఇళ్ళ స్థలాలు అందేవిధంగా విన్నతిపత్రాన్ని అందజేసి వారి సంపూర్ణ సహకారాన్ని కోరాలని తీర్మానించారు.అక్రిడేషన్ కలిగిఉండి సొసైటి నిర్ణయించిన కాలపరిమితి ఉన్నవారికే హౌజింగ్ సోసైటిలో సభ్యత్వాల రశీదులు ఇవ్వాలని నిర్ణయించారు.రానున్న వారం రోజుల వ్యవధిలోనే సభ్యత్వాల రశీదుల జారీ పక్రియను పూర్తి చేయాలని మూడు యూనియన్ల ప్రతినిధులు అభిప్రయపడ్డారు. ఇందుకుగాను నవంబర్ 2న మూడు జర్నలిస్ట్ యూనియన్లకు చెందిన సమన్వయ కమిటి సభ్యులు సొసైటి డైరెక్టర్లతో సమావేశం కావాలని నిర్ణయించారు.మూడు యూనియన్లతో ఏర్పాటైన సమన్వయ కమిటి సలహాలు,సూచనలను సొసైటి గౌరవించాలని కూడా తీర్మాణం చేయడం జరిగింది. ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) తరుపున ఆ యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,రాష్ట్ర కమిటి సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర ఎలక్రానిక్ మీడియా అసోసియేషన్ నాయకులు నర్వనేని వెంకట్రావ్,టియుడబ్ల్యుజె(టిజెఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ,కార్యదర్శి చిర్రా రవి, జిల్లా నాయకులు బి.ఉదయ్ కుమార్ ,టియుజెఎఫ్ (ఎఫ్) నుంచి జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు,జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులను విశేషంగా ఆకట్టుకున్న ఓపెన్ హౌస్








**అడిషనల్ డీసీపీ ఆడ్మిన్**

**ఖమ్మం, సూర్య బ్యూరో :** "ఓపెన్ హౌస్" విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుందని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవములలో భాగంగా ( ఫ్లాగ్ డే ) పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ ప్రారంభించారు. అడిషనల్ డీసీపీ స్వయంగా పోలీసులు వినియోగించే ఆయుధాల పనితీరును విద్యార్థులకు వివరించారు. ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆయుధాలు, శ్రమించే తీరు, పనివిధానం, తదితరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అసాంఘిక శక్తులు, సంఘ విద్రోహశక్తులు గుమిగూడి అల్లర్లకు పాల్పడే సందర్భాల్లో నివారించేందుకు ఉపయోగించే వివిధ అత్యాధునిక ఆయుధాలు వాటి పనితీరు, టియర్ గ్యాస్ షెల్, వైర్లెస్సెట్, బాడీవోర్న్ కెమెరాలు, బాంబు డిస్పోజబుల్ సిబ్బంది వినియోగించే పరికరాలు, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్, సమాచారం కోసం ఉపయోగించే మ్యాన్పాక్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యల సందర్భంలో పోలీసు జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండ్లర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, 303తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 9 ఎంఎం పిస్టల్, కార్బైన్,ఎంపీ-5కే సబ్మెషిన్ గన్, 0.22 రైఫిల్, 5.56 ఎంఎం ఇన్సాస్, 762ఎంఎం ఏకే 47, టియర్ గ్యాస్ గన్ ఆయుధాల పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఆర్ ఐ కామరాజు, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

# రక్తదానంశిబిరాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం సూర్య బ్యూరో :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్‌డే) పురస్కారించుకొని నేలకొండపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిభిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్యతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా735 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారందరికీ సర్టిఫికేట్లను అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలా అండ్ ఆర్డర్ ప్రసాదరావు, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళీ, ఎస్సై పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన మెడికల్ కళాశాల అవినీతి తిమింగలాలు

**రూ 3లక్షలు లంచం తీసుకుంటాడుగా పట్టుకున్న ఏసీబీ డిఎస్పి వై రమేష్**



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఏవో ఖలీల్, జూనియర్ అసిస్టెంట్ సుధాకర్ రూ. 3 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పి వై.రమేష్ తెలిపారు. మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న49మంది సిబ్బంది వేతనం బిల్లు చెల్లించేందుకు ఒక ప్రయివేట్ ఏజెన్సీ నుండి రూ 15 లక్షలు లంచం డిమాండ్ చేయగా, రూ 7 లక్షలు ఒప్పందం చేసుకొని, మొదటి విడతగా 3 లక్షలు లంచం తీసుకుంటుండగా మంగళవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# యస్.బి.ఐ.టి. లో ముగిసిన యాంటీ నార్కోటిక్స్ సదస్సు




**ఖమ్మం సూర్య బ్యూరో :** స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన యాంటీ నార్కోటిక్స్ అవగాహన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుత సమాజంలో యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా భవిష్యత్తుపై దృష్టి కేంద్రీకరించాలని, తోటి విద్యార్థులను జాగృత పరచడంలో సహాకరించటం ద్వారా దేశ పురోగతికి తోడ్పడాలని ఆయన తెలిపారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారి ఆధ్యర్యంలో జరిగిన ఈ సదస్సులో ముఖ్య వక్తగా పాల్గొన్న డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలిస్ నార్కోటిక్స్ విభాగము మధు మోహాన్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడుక వల్ల విద్యార్థులు తమ విలువైన జీవితాన్ని మరియు ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని, నార్కోటిక్స్ గా పరిగణించబడే డ్రగు, వాటి పర్యవసానాలు, భాదితులు మరియు వ్యాపారులపై చట్టప్రకారమైన చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాఎం ఎ.వి.వి. శివ ప్రసాద్, డా|| యన్. శ్రీనివాసరావు, డా|| జె. రవీంద్రబాబు, హెచ్.ఒ.డిలు డాఎం కె. అమిత్ బింధాజ్, డా|| టి, చరణ్ సింగ్, డా|| కె. స్ఫూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల పక్షాన నిలబడుతున్న సూర్య తెలుగు దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ,టెక్స్ టైల్స్, చేనేతశాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గండుగులపల్లిలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన సూర్య యాజమాన్యానికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పాత్రికేయులు ప్రభుత్వానికి సహకరించాలని ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వార్తల రాసి ప్రజల ముంగిట ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు తెలంగాణ రాష్ట్ర పామాయిల్ సంఘం అధ్యక్షులు ఆలపాటి ప్రసాద్, మండల నాయకులు రావు గంగాధర్‌రావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్రా వసంతరావు, కాసాని నాగ ప్రసాద్, బొచ్చు సత్యనారాయణ, ప్రజా ప్రెస్ క్లబ్ సభ్యులు షేక్ ఖాసీం, బజ్జూరి శ్రీనివాసరావు, మేకల ఉపేంద్ర, గుల్లా రాంబాబు, ఎండీ సాలార్, పరిటాల రాము,బొబ్బిలి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య దినపత్రిక 18 వ వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ తాటిపాముల సురేష్, రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ నాగ భవానిల చేతుల మీదుగా సూర్య దినపత్రిక 18వ వార్షికోత్సవ సంచికను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సూర్య దినపత్రిక ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలపై వార్తలు రాస్తూ అనేక కథనాలతో ముందుకు వెళ్తున్న పత్రిక యాజమాన్యాన్ని పాత్రికేయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు అన్నారపు వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు సర్వేష్ గౌడ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఎక్సైజ్ శాఖ ఆకస్మిక దాడులు

### 179 కేజీల బెల్లం,21 కేజీల పటికను స్వాధీనం



జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలోని మణికంఠ కిరాణా షాపులో గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం, పటికను మంగళవారం ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ పోలీసులు వివరాలను వెల్లడించారు. జూలూరుపాడు మండల పరిధి కరివారిగూడెం తవిసిగుట్ట కు చెందిన బోడా బాలు అనే వ్యక్తి నాటుసారాకు ఉపయోగించే 10 కేజీల బెల్లం,1 కేజీ పటికతో పట్టుబడినట్లు తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు బాలు ను బెల్లం,పటిక ఎక్కడి నుండి కొనుగోలు చేసావని అడుగగా జూలూరుపాడు మణికంఠ కిరాణం వద్ద అని తెలపడంతో కొత్తగూడెం ఎక్సైజ్ శాఖ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయశ్రీ సమాచారం అందించి సీఐ ఆదేశాలతో సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించి మణికంఠ కిరాణంలో గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం 169 కిజీలు,20 కేజీల పటికను ఎక్సైజ్ శాఖ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.షాపు యజమాని మణికంఠ ను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 179 కేజీల బెల్లం, 21 కేజీల పటిక ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని మణికంఠ,బాలు లను అదుపులోకి తీసుకున్నామని ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ కానిస్టేబుల్స్ సత్యనారాయణ,మౌనిక,అఖిల,సాయి పల్లవి,నాగరాజు పాల్గొన్నారు.

## డిస్పెన్సరీలో నైట్ షిఫ్ట్ సిబ్బందిని నియమించాలి

### - హెచ్ఎంఎస్



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని డిస్పెన్సరీలో నైట్ షిఫ్ట్ లో కనీసం ఫస్ట్ ఎయిడ్ చేయడం కోసం ఒక వార్డ్ అసిస్టెంట్ లేకుండా ఉండడం చాలా బాధాకరమని హెచ్ఎంఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఎస్ఓ టు జీఎం కోటిరెడ్డికి మెమోరడం అందజేసారు.అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, పర్మినెంట్ కుటుంబాలు దాదాపు పదివేల మంది నివసించే ఏరియాలో ఉన్నటువంటి డిస్పెన్సరీలో రాత్రి వేళలో కార్మికులు పలు రకాల ఇబ్బందులకు గురైతే పట్టించుకునే నాథుడే లేదన్నారు.ఇకనైనా కార్మికుల సౌకర్యార్థం నైట్ షిఫ్ట్ లో కూడా ఫస్ట్ ఎయిడ్ చేయడం కోసం అనుభవజ్ఞులైన వార్డ్ అసిస్టెంట్లను నియమించవలసిందిగా హెచ్ఎంఎస్ యూనియన్ తరపున డిమాండ్ చేసారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు గణిపాక శ్రీనివాస్ ఇస్మాయిల్, మొగిని, అలీముద్దీన్, అజయ్ బాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరవేగంగా ఇల్లందు మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు

### త్వరలోనే ప్రారంభోత్సవానికి సన్నాహాలు
### షాపుల కేటాయింపులో ఎలాంటి పైరవీలు చెల్లవు
### చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న మోడల్ మార్కెట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న మార్కెట్ ఇరుకుగా ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఐదు సంవత్సరాలుగా మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతూనే ఉన్నాయి. మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి కృషితో ఈ మధ్యకాలం నుండి నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. ఎప్పుడో పూర్తి కావలసి ఉండగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా ఆలస్యమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే మరో రెండు వారాలలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ల చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి



సన్నహాలు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర రావు వెల్లడించారు. ఇందులో భాగంగానే మంగళవారం నాడు మోడల్ మార్కెట్ ను ఇల్లందు పాలకవర్గ సభ్యులు పరిశీలించారు. షాపుల కేటాయింపులో ఎలాంటి అక్రమాలు జరగకుండా పారదర్శకంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఈ మురళి, ఏవో శ్రీనివాస్ రెడ్డి, 24 వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద మెగా మెడికల్ క్యాంపు







కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– భగవాన్ ధన్వంతరి జయంతి సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులోని శ్రీ వెంకటరమణ ఆయుర్వేదిక్ హాస్పిటల్లో ఉచిత మెగా మెడికల్ క్యాంపును మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిఎస్పి అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు. అదేవిధంగా గౌరవ అతిథులుగా సిఐ నాగరాజు, 3 టౌన్ సిఐ శివప్రసాద్, వన్ టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్ఐ కె నరేష్ హాజరై పేషెంట్లకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ క్యాంపులో సయాటికా, స్పాండిలైటిస్, మోకాళ్ళ అరుగుదల, డిస్క్ ప్రాబ్లం, నడుము నొప్పి, మెడ ఎముకలు అరుగుదల, కీళ్ల నొప్పులకు పేషంట్లని ఉచితంగా పరీక్షించి మందులను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆయుర్వేదం చాలా గొప్ప వైద్యం అని, అన్ని వ్యాధులకు అతి త్వరగా పని చేసే విధంగా మందులు తయారు చేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఆయుర్వేదంలో దీర్ఘకాలిక వ్యాధులైన కీళ్లవాతం, నడుము, నొప్పి డిస్క్ ప్రాబ్లం లకు చాలా త్వరగా ఉపశమనం దొరుకుతుందని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపులో డాక్టర్ యు రమేష్ బాబు డాక్టర్ రాయపాటి మానస పేషంట్లను పరీక్షించారు. మెడికల్ క్యాంపును చాలా ఎక్కువ సంఖ్యలో ప్రజలు వినియోగించుకున్నందుకు ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ యు వేణు బాబు ధన్యవాదాలు తెలియజేశారు.

## సమగ్రంగా ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలి

### - నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి సర్వే
### - సర్వేకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పూర్తి చేయాలి
### - కుటుంబ సర్వే పై వీడియో కాన్ఫరెన్స్
### - సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క






కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)– రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో ఆయన కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలైన అంశాలను భట్టి వివరించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను వారికి మెరుగుపరచడానికి ఈ సర్వే ఉపయోగిస్తామన్నారు. ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సిఆర్పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చున్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10శాతం ఇళ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీ చేయాలని తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ, స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇళ్ళ జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విధంగా ప్రచారం చేయాలన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలపాలని, నింపిన షెడ్యూల్ ఫారంను జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ అయ్యే విధంగా పని తీరు ఉండాలని అన్నారు. నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే ధాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పర్యవేక్షించాలని అన్నారు. అదేవిధంగా సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల నియామకం చేపట్టాలన్నారు. గురువారం తాసిల్దార్లు, ఎన్యుమరేటర్లు, ఎంపీడీవోలు, సర్వే సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. సర్వే సిబ్బందికి అవసరమైన శిక్షణ సామాగ్రిని ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చంద్రశేఖర్, సిపిఒ సంజీవరావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించటం లో రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాలు విఫలం చెందాయి



కూసుమంచి సూర్యా మేనేజర్ న్యూస్....

ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించటం లో రాష్ట్ర, కేంద్రం ప్రభుత్వాలు విఫలం చెందాయి అని ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం కుసుమంచి మండలం కేంద్రంలో ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల కరపత్రాలను సిపిఐ జిల్లా సమితి సభ్యులు గుండెపోంగు మల్లేష్ ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ కలిసి విడుదల చేశారు.ఈసందర్భంగా ఉపేందర్ మాట్లాడారు. దేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడంతో నిరుద్యోగ సమస్య అంతకంత పెరిగిపోవడమే కాకుండా దేశ ఆర్థిక ప్రగతి సైతం కుంటుపడుతుందన్నారు. ఉపాధి ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ఏ ప్రభుత్వం కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించలేవని తెలిపారు. పాలకుల ఎంతసేపటికి ప్రవేట్, కార్పొరేట్ పెట్టుబడి దారి వ్యవస్థలపైనే ఆధారపడినంత కాలం దేశ ఆర్థిక సమతుల్యత సాధ్యం కాదన్నారు. పాలకుల చర్యల కారణంగా దేశం లో గత 10 ఏళ్లలో వందలాది ప్రభుత్వ రంగ సంస్థలు మూతపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.నవంబర్ 3న ఏదులాపురంలో నిరుద్యోగ సమస్య, పాలకులు అవలంబిస్తున్న విధి విధానాల పరిష్కారాల కోసం యువకుల్లో రాజకీయ చైతన్యం కలిగించడం కోసం ప్రొఫెసర్ ఖాసీం చే రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రదిప్.వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యం తగదు

**-పంచాయతీ కార్యదర్శులకు అవగాహన లోపంతో తప్పిదాలు**

**-రూ 1036271 రికవరీ, రూ లక్ష 39వేలు జరిమానా**




కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

ఉపాధి హామీ పనుల్లో సిబ్బంది నిర్లక్ష్యం తగదని డి ఆర్ డి ఏ అడి షనల్ పిడి శిరీష హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులపై 1బి4బి23 నుండి 31-03బి24 జరిగిన ఉపాధి హామీ పనులు రూ 5,63 ,42641 15వ సామాజిక తనిఖీ ప్రజా వేదిక సమావేశం సోమవారం, మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు అడిషనల్ డిఆర్ డీఏ శిరీష అధ్యక్షతన కొనసాగింది. గ్రామాల్లో ఈజీఎస్ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా, పంచాయతీ కార్యదర్శుల అవగాహన లోపంతో తప్పిదాలు జరిగినట్లు వెల్లడయ్యాయి. అంశాల వారీగా అధికారులు వాటిని నమోదు చేసుకున్నారు. మండల వ్యాప్తంగా హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించడంలో ఈఎస్ సిబ్బంది పూర్తిగా వైఫల్యం చెందినట్లు వెల్లడైయినాయి. ఒకరి బదులు మరొకరు పని చేసినట్లు గుర్తించారు.ఒకే కుటుంబంలో రెండు జాబ్ కార్డులు జారీ చేశారు. మండల వ్యాప్తంగా ఈజీఎస్ ,పారెస్టు, పంచాయతీ రాజ్ శాఖ లకు గాను రూ లక్ష 39వేలు జరిమానా,రూ 10లక్షల 36వేల 271 రికవరీ చేయాలని ఆదేశించినట్లు, ముగ్గురు సీనియర్ మేట్ల ను తోలగించి నట్లు, పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు డీఆర్డీఏ అడిషనల్ పీడీ శిరిష విలేకరుల సమావేశం లో వెల్లడి ంచారు. ఈసమావేశంలో విజిలెన్స్ అధికారి పవన్, అంబుడ్స్ మేన్ రమేష్ , ఎంపీడీవో రవీందర్,ఎస్ టీయం నరేందర్,ఎస్ఆర్ పీ సాంబశివ చారీ, ఇజీఎస్ ఏపీవో శ్రీరాణి, డీఆర్పీలు,ఈజీఎస్ టీఏ లు,ఎఫ్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## పాతర్లపాడులో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంబొత్సవం

**-రైతులు తీసుకొచ్చిన పత్తిలో కోత విధిస్తే సహించబోము.**

**-వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తాం, -ఇది రైతుల పక్షపాత ప్రభుత్వం.**

**-మద్దతు ధర ఇవ్వడం తో పాటు 12 శాతం ఉండే విధంగా చూసుకోవాలి.**

**-వరికి సన్నారకం వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పాము,ఇవ్వబోతున్నమ్.**

**-ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకుపోవాలి.**

**-సీసీఐ నామ్స్ ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి, -ఒక్క కేజీ తరుగు తీయొద్దు.**



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలయపాలెం మండలం పాతర్లపాడు లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంబొత్సవం సందర్భంగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూరైతులు తీసుకొచ్చిన పత్తి లో కోత విధిస్తే సహించబోము.వేబ్రిడ్జి కాటాలో తేడా వస్తే మిల్లు సీజ్ చేయిస్తాం. ఈసంవత్సరం అధిక వర్షాలతో పత్తి పంట నష్ట పోయారు.రెండు లక్షల ఎకరాల్లో 20 టన్నుల పంట ఉత్పత్తి అవుతుంది.తొమ్మిది సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసాం.మద్దతు ధర ఇవ్వడం తో పాటు 12 శాతం ఉండే విధంగా చూసుకోవాలి.ఇది రైతుల పక్షపాత ప్రభుత్వం.ఏరైతుకు ఎక్కడ ఇబ్బంది కలగొద్దని విప్లవాత్మక మార్పులు చేసం .18వేల కోట్ల రుణమాఫీ చేసం .ప్రతిపక్షాలు కారుకూతలు కూస్తు న్నారు.అర్హులైన రైతులందరికీ తల తాకట్టు పెట్టైన రుణమాఫీ చేస్తాం.డ సెంబర్ లోపే 13 వేల కోట్ల రుణమాఫీ అమలు చేస్తాం.అర్హులైన పేదలకు అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు దీపావళి కానుకగా ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వబోతున్నాం.ఆనాడు రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఎలా ఇల్లు కట్టిచారో ఇప్పుడు కూడా అలాగే ఇస్తాం.వరికి సన్నారకం వడ్లకు 500 బోనస్ ఇస్తామని చెప్పాము,ఇవ్వబోతున్నమ్.ధాన్యంలో తేమ శాతం కోసం ఎండబెట్టుకుని తీసుకుపోవాలి.సీసీఐ నామ్స్ ప్రకారం రైతులు పత్తిని తీసుకురావాలి.ఒక్క కేజీ తరుగు తీయొద్దు.కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకురావాలి.రైతులు పిర్యాదు చేస్తే అధికారులమీద చర్యలు తీసుకుంటాం. రైతులకు ఎక్కడ నష్టం కలుగకుండా చూడాలి.రైతుల అవసరం, కష్టాలు తీర్చాల్సిన బాధ్యత మనపై ఉంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఏపీఎం అలివేలుమంగా ఏపీవో నరసింహారావు వ్యవసాయ శాఖ ఏడి సరిత ఏవో సీతారాం రెడ్డి మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి చావా శివరామకృష్ణ తాటికొండ కిరణ్ కొప్పుల అశోక్ బెల్లం శ్రీనివాస్ బోడ మంగీలాల్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ దూదిమెట్ల వెంకట్ తిమ్మిడి వెంకట్ మేకల సైదులు తురక వేణు చిప్పరపల్లి రమేష్ పొదిల కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి









తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య వైద్య రంగాల అభివృద్ధికి కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ పౌరసరఫరాల శాఖ మంత్రి తిరుమలాయపాలెం, బీరోలు, గోల్ తండా, జల్లెపల్లి, గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు పాల్గొన్నారు ఇటీవల వచ్చిన వరదలు కొట్టుకుపోయిన బీరోలు పెద్ద చెరువు కట్టకు మూడు కోట్ల అంచనా వ్యయంతో తిరిగి పునర్నిర్మాణం చేపట్టిన పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసి ఆయన పనులు ప్రారంభించారు అనంతరం గోల్ తండాలో శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు ఇక్కడ నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రైతులకు నష్టం కలిగించే పనులు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పేదవారి ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ రాజ్యం అని తెలిపారు. కేవలం నెలరోజుల వ్యవధిలోనే 18 వేల కోట్ల రైతుల రుణాలను మాఫీ చేశామని మరో 13 వేల కోట్ల రైతు రుణాలను వచ్చే డిసెంబర్ నాటికి మాఫీ చేయబోతున్నట్లు వివరించారు దీపావళి కానుకగా ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాని కల నెరవేరేలా ఇందిరమ్మ ఇండ్లను సైతం ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మంజూరు చేశారని అర్హులైన వారికి విడుదలవారీగా వచ్చే నెల ఒకటి రెండు తేదీలలోనే నూతన గృహాలకు ముగ్గులు పోసే కార్యక్రమానికి కూడా త్వరలో శ్రీకారం చుట్టా ఉన్నట్టు వివరించారు రైతులు పండించే వరి పంటకు సైతం మరో 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన సంబంధిత అధికారులకు ఫోన్ చేస్తే అధికారులు కూడా వెంటనే స్పందించి రైతుల సవ ఎస్యలు తీర్చేలా చూడ ాలన్నారు అనంతరం ఆయా గ్రామాల్లో ఇటీ వల మృతి చెందిన కు టుంబాలను పరామ ర్శించారు జల్లేపల్లి తిరుమలాయపాలెం ప్రభుత్వ పాఠశాలలో 157 మంది బాలికలకు పిఎస్ఆర్ ట్రస్టు ద్వారా ఉచిత సైకిళ్ళు పంపిణీ చేశారు పాలేరు నియోజకవర్గం లోని 4 మండలాలను ప్రతి మండలంకు ఒక్కొక్క ఒక్కొక్కటి చొప్పున ఎనిమిది లక్షల రూపాయల వ్యయంతో మోడల్ సైన్స్ ల్యాబ్ ను ఏర్పాటు చేసుకునేందుకు పనులు ప్రారంభి ంచాలని డీఈఓకు తెలిపారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖరశర్మ, తహసిల్దార్ పివి రామకృష్ణ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ ఏపీఎం అలివేలుమంగా ఏపీవో నరసింహారావు వ్యవసాయ శాఖ ఏడి సరిత ఏవో సీతారాం రెడ్డి తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాల హెచ్ఎం బి విజయకుమారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి చావా శివరామకృష్ణ తాటికొండ కిరణ్ కొప్పుల అశోక్ బెల్లం శ్రీనివాస్ బోడ మంగీలాల్ మిరియాల విక్రం రెడ్డి వెన్నం సుధాకర్ రెడ్డి పోట్ల కిరణ్ దూదిమెట్ల వెంకట్ తిమ్మిడి వెంకట్ మేకల సైదులు తురక వేణు చిప్పరపల్లి రమేష్ పొదిల కుమార్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల ఒకటవ తారీకునే ఉద్యోగస్తులకు జీతాలు తెలుస్తున్నాం

## - డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క





ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-

గత తెలంగాణ ప్రభుత్వ పరిపాలన వైఫల్యంతో అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం గాడిలోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక,విద్యుతు శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మంగళవారం మండలంలో 9 కోట్ల35 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,భూమి పూజ కార్యక్రమాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి చేశారు.మొలుగు మాడు నుండి నాగవర పాడు వరకు రెండు కోట్ల డెబ్బై ఐదు లక్షల అంచనతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు,చొప్పకట్లపాలెం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు 3 కోట్ల 40 లక్షల అంచనతో నిర్మి%శీ%చనున్న నూతన బిటి రోడ్డుపను లకు,మామునూరు నుండి రాజుల దేవరపాడు వరకు 90 లక్షల అంచనతో నిర్మించనున్న నూతన బిటి రోడ్డు పనులకు, మామునూరు వయా లక్ష్మీపురం నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు 2 కోట్ల 30 లక్షల వ్యయంతో నిర్మి%శీ%చనున్న నూతన బిటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం చొప్పకట్లపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఎటువంటి అభివృద్ధి లేక వెనుకబడి పోయామని పది సంవత్సరాల అభివృద్ధితోపాటు రాబోయే 20 సంవత్సరాలకు సరిపడా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఎక్కడ ఉన్నా ప్రతిరోజు మధిర అభివృద్ధిపై సమీక్ష చేస్తానని తెలిపారు.నాకు మొదటి నుండి అండగా ఉన్న మండలం ఎర్రుపాలెం మండలం అని అన్నారు. ప్రతి పైసా ప్రజల కోసం ప్రణాళిక బద్ధంగా ఖర్చు పెడతామన్నారు.దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా ఒకేసారి 18 వేల కోట్లు రైతుల ఖాతాలో పంట రుణమాఫీ కింద జమ చేశామని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు గ్రామ సభలు నిర్వహించి ఐదు లక్షలతో ప్రతి ఒక్కరికి ఇంటిని నిర్మిస్తామన్నారు.ప్రతి నియోజకవర్గంలో మొదటి దశలో 3,500 ఇళ్లు నిర్మిస్తామన్నారు. మనందరి కల ఇందిరా డైరీ లోగోను ఈరోజు మధిరలో ఆవిష్కరించుకున్నామని తెలియజేశారు.డ్వాక్రా మహిళలకు పాడిగేదలు ఇప్పించి వారిని పారిశ్రామికవేత్తలుగా మారుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మన్నే ఉషా శారద, ఎంపీడీవో బి సురేందర్, ఎంపీఒ శ్రీలక్ష్మి,ఎస్సై వెంకటేష్,వివిధ శాఖల అధికారులు,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర రావు,రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,బీసీ సెల్ అధ్యక్షుడు వీరభద్రం, మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, పిసిసి సభ్యులు శీలం ప్రతాపరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం. శ్రీనివాస్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు తలపురెడ్డి నాగిరెడ్డి, జిల్లా నాయకులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, యర్రమల పూర్ణచంద్రారెడ్డి,వేజెండ్ల సాయికుమార్,అనుమోలు కృష్ణారావు, పెద్ద గోపవరం సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ,మాజీ ఎంపీపీ దేవర కొండ శిరీష, మాజీ ఎంపీటీసీ తల్లపురెడ్డి ప్రవళిక,,శీలం ఉమామహేశ్వరి,అనురాధ, శీలం వెంకటరావిరెడ్డి,సముద్రాల పురుషోత్తం,పసుపులేటి వెంకట నారాయణ,రత్నాలరెడ్డి, సామినేని హనుమంత రావు,షేక్ జానీ భాష, ఇస్మాయిల్,జంగా పుల్లా రెడ్డి,మొగిలి అప్పారావు, రామిరెడ్డి,యన్నం పిచ్చిరెడ్డి,బాబురావు,వేమిరెడ్డి






వెంకటరెడ్డి,పోతురాజు కొండ, వెన్నపూస కృష్ణారెడ్డి, యర్రమల వెంకటరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు,గ్రామశాఖ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ రుణాల మాఫీకి తెల్లని రేషన్ కార్డు ఆధారం దేనికి

## -జిల్లా మంత్రులై జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై నిర్లక్ష్యం ఎందుకు

## -బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

## -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



- చింతకాని సూర్య మేజర్ న్యూస్:-

వ్యవసాయ రుణాల మాఫీకి తెల్ల రేషన్ కార్డు ఆధారం దేనికని, ఆనాడు తెల్ల రేషన్ కార్డు ద్వారానే ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చిందా, ఇదంతా కాలయాపన కోసమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఘాటుగా విమర్శించారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో సిపిఎం 9వ మండల మహాసభ మంగళవారం జరిగింది. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా వత్సవాయి జానకి రాములు, ఆలస్యం రవి, అరుణ వ్యవహరించారు. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ నాయకులు తెగుళ్ల నాగులు సిపిఎం పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన మహాసభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసిందని, కానీ ఆ వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. రైతుల రుణమాఫీ పై క్యాబినెట్ కమిటీ నిర్ణయం చేసి అమలు చేయవచ్చు నన్నారు. తమ అధికారంలోకొస్తే రైతు భరోసా రూ. 15 వేలు, రైతు రుణమాఫీ రెండు లక్షల పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయటం దేనికంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ పై రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లిన దేవుళ్ళపై ప్రమాణం చేశాడని ఎద్దేవా చేశారు. కొంతమందికి రుణమాఫీ చేసి అందరికీ రుణమాఫీ చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం దారుణం అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాము వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఖమ్మంలో ఘోరావ్ చేస్తే స్పష్టమైన సమాధానం చెప్పలేదన్నారు. ప్రజలను మోసం చేస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల సొంత జిల్లాలో ముగ్గురు మంత్రులుగా ఉండి కూడా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన వారిని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కమిటీ వేసిందని, ఆ కమిటీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకి విపరీతంగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ లో బిజెపి ప్రభుత్వం గంగా నది నీటితో శివాలయాలను శుద్ధి చేస్తామని ప్రకటించినందని, ఈ గంగా నది నీటిని తీసుకువెళ్లే రహదారులలో ముస్లిం మైనార్టీల పేర్లతో షాపులు ఉంటే దాడులు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం దారుణం అన్నారు. సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతిక గాయాన్ని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థులు తీసుకెళ్లి నివాళులర్పించారని, అంతటి ఘనత ఈ దేశంలో మరెవ్వరికీ దక్కలేదన్నారు. నిర్బంధాలను ఎదుర్కొంటూ పోరాటరంగంలో నిలబడాలన్నారు. భవిష్యత్తు అంతా కమ్యూనిస్టులదేన ని, సిపిఎం శ్రేణులు ఈ వాస్తవాలను గ్రహించి నిరుత్సాహ పడకుండా ప్రజలలో ఉంటూ నిర్బంధాలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఒడిశాలో ముస్లింలు తమ పొలాలు అమ్ముకోవాలంటే ముఖ్యమంత్రి అనుమతి తీసుకోవాలని బిజెపి ప్రభుత్వం చట్టం చేయబో తుందని ఇది ఎక్కడ న్యాయం అంటూ ఆయన ప్రశ్నించారు. తొలుత సంతాప తీర్మానాన్ని సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రవేశపె ట్టారు. మండల మహాసభ నివేదికను గోపాలరావు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బొంతు రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు, సిపిఎం మధిర రూరల్, ఎర్రుపాలెం కార్యదర్శులు మందా సైదులు, మద్దాల ప్రభాకర్ సిపిఎం సీనియర్ నాయకులు పాపినేని రామ నర్సయ్య, శీలం నరసింహారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**నూతన కార్యదర్శిగా రాచబంటి రాము ...**

మండల పరిధిలో కోదుమూరు గ్రామానికి చెందిన రాచ బంటి రాముని సిపిఎం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ 24 మంది మండల కమిటీ సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులుగా మడిపల్లి గోపాలరావు వత్సవాయి జానకి రాములు మద్దిని బసవయ్య యజ్ఞ నారాయణ గడ్డ రమణ దేశ బోయిన ఉపేందర్ లింగం కోటేశ్వరావు లింగం ప్రభాకర్ ఇంకా మరికొందరితో ఈ కమిటీ లో ఎన్నికయ్యారు.

# మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

కొణిజర్ల సూర్య(మేజర్ న్యూస్)..

మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా వుండాలని పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నరసింహారావు అన్నారు.మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సాధ్యమేనని పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు పిలుపునిచ్చారు .స్కోప్ ఆర్డి మా చార్జెస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం పల్లిపాడు,లాలాపురం గ్రామల సమీపంలో గల కార్తీక్ విద్యాలయం నందు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా నరసింహారావు హాజరై మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు .పోలీసు వ్యవస్థ అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి ఆ నిరంతరం కృషి చేస్తుదని,బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే ఉపయోగించాలని హితవు పలికారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు.పోలీస్ మానవ అక్రమ అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు,అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు. అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతు




ందని,అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మరియు మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హాలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి మరియు బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల యొక్క భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత కళాశాల ప్రిన్సిపల్ మాధవరెడ్డి, పాఠశాల ఇంచార్జ్ రామారావు కానిస్టేబుల్ బాలాజీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖలీల్ ఖాన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు ఏకరూప దుస్తులు!

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యన భ్యసించే విద్యార్థులకుజ యూనిఫాం అందిస్తున్న రాష్ట్ర సర్కార్ తాజాగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న చిన్నారులకు సైతం ఇవ్వాలని నిర్ణయించింది. త్వరలోనే యూనిఫాం పంపిణీకి అధికారులు సిద్ధం చేస్తున్నారు.మలి విడతలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులందరికీ ప్రభుత్వం యూనిఫాం అందజేయనుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు యూనిఫాం అందించటానికి రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది.ఇప్పటి వరకు పాఠశాలల స్థాయి విద్యార్థులకు అందించే యూనిఫాంను అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పంపిణీ చేయాలని ఆలోచన చేసింది. యూనిఫాం దుస్తుల్లో చిన్నారులు సందడి చేయనున్నారు. యూనిఫాంలోనే అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు కూడా కనిపించనున్నారు. ఇందుకు అవసరమైన వస్త్రాన్ని ప్రభుత్వం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థకు పంపించింది. దస్త్రాన్ని మహిళా సంఘాల సభ్యులు కుడుతున్నారు. మరికొద్ది రోజుల్లోనే సీఎం రేవంత్ రెడ్డి.మంత్రులనేతృత్వంలో లాంఛనంగా యూనిఫాం పంపిణీప్రక్రియ ప్రారంభం కానుంది. యూనిఫాంపంపిణీతో చిన్నారులను ఆకర్షించవచ్చనేఆలోచనలో ప్రభుత్వం ఉంది. అంగన్వాడీచిన్నారుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## సమావేశంలో మాట్లాడుతున్న తోటకూరి శివయ్య

### -టిడిపి పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రత్యేక కార్యచరణ

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



కామేపల్లి మండలంలో ప్రతి గ్రామంలో టిడిపి పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించ డానికి ప్రత్యేక కార్యచరణ చేస్తున్నట్లు టిడిపి జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, పుచ్చకాయల సత్యనారాయణ లు అన్నారు. మండల పరిధిలోని కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీకి పూర్వ వైభవం వస్తుందని అన్నారు. టిడిపి కార్యకర్తలు పదిలంగా ఉన్నారని, ప్రతి గ్రామంలో టిడిపి సభ్యత్వం నమోదు చేసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. టిడిపి పార్టీ సభ్యత్వ కొరకు రూ100 రూపాయలు చెల్లించిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మిన్ని సత్యనారాయణ, ములకలపల్లి నాగేశ్వరరావు, తోటకూరి ఉపేందర్ రావు, పుచ్చకాయల రామకృష్ణ, మల్లికార్జున్, అజ్మీర హరి, నూతలపాటి నాగేశ్వరరావు, గోకర ఉపేందర్, కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించుకుందాం

### టీఎస్ యు టి ఎఫ్ (TSUTF ) సత్తుపల్లి.



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సోమవారము రాత్రి జరిగిన టీఎస్ యు టిఎఫ్ ( TSUTF) మండల మహాసభల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని మహాసభ పిలుపునిచ్చింది. ఈ మహా సభల్లో నూతన కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకున్నారు. సత్తుపల్లి మండల అధ్యక్షులుగా చెరుకు శ్రీనివాసరావు , ప్రధాన కార్యదర్శిగా కొక్కెరగడ్డ వేంకటేశ్వర రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కనమతరెడ్డి శ్రీదేవి, ఐ నాగేశ్వర రావు, కోశాధికారిగా ఎం. మధుసూధనరావు, ఆడిట్ కన్వీనర్ గా శీలం వెంకటేశ్వర రావు, కార్యదర్శులుగా .అశోకచక్రవర్తి , .సూరయ్య, కే వెంకటేష్ .కే శేషు కుమార్,. ఎస్ నాగమణి, టి రవీంద్రనాథ్ ,. సి హెచ్ నిరంజన్ , పి . శిరీష. లను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి దయానంద్ , ఎంఈఓ నక్కా రాజేశ్వర రావు, జిల్లా అధ్యక్షులు జీవి .నాగ మల్లేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు వీ వీ రామారావు , జి ఎస్ ఆర్ రమేష్ లు నూతనంగా ఎన్నికైన ఆఫీస్ బేరర్లు ను అభినందించారు.

## క్రమ శిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలి

### -నిరుపేద విద్యార్థికి పరిశ సీతారత్నం. చారిటబుల్ ట్రస్ట్ చేయూత

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):




క్రమశిక్షణతో ఉన్నతస్థాయికి ఎదిగి, సమాజానికి సేవచేయాలని ఖజానాశాఖ ఉపసంచాలకులు ఎస్. వి. ఎస్. నరసింహం కోరారు.జనగామ ప్రభుత్వ వైద్యవిద్యా లయంలో ప్రవేశం పొందిన నిరుపేద విద్యార్థి మాతంగిశ్రీపతి కి పరిశసీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందించిన ఇరవైవేల రూపాయల చెక్కు ను మంగళవారం శ్రీపతికి ఖజానాశాఖ ఉపసంచాలకులు అందజేసి ఆశీస్సులు అందజేశారు. నేలకొండపల్లి మండలం సుర్దేపల్లికి చెందిన నిరుపేద దళితులైన మాతంగి వెంకటేశ్వర్లు, సుశీల దంపతుల అభ్యర్థన మేరకు ఆర్థిక చేయూత ను మా మనుమరాలు కుంచకూరి పోష్యసాయి జన్మదినోత్సవం సందర్భముగా తల్లి దండ్రులు కుంచకూరి సతీష్ , ఝాన్సీ కుమారి చేసినట్లు ట్రస్ట్ ఛైర్మన్ పరిశ. పుల్లయ్య తెలిపారు. కార్యక్రమంలో సబ్ ట్రజరీ అధికారి కె. ఏ. డి. సాగర్, ఎస్. జి. పి. ఎ. టి. జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఆర్థికకార్యదర్శి కె. వెంటేశ్వర్లు, సంకాపూర్ణచంద్రరావు, కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రసన్న, విద్యార్థి తండ్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైల్వే కాలనీలోని కాలీ ప్లాట్ లలో పాముల సంచారం....

### పేరుకుపోయిన చెత్తాచెదారం... భయాందోళనకు గురవుతున్న కాలనీవాసులు

ఖమ్మం, సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 29

ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లో ఖాళీగా ఉన్న ప్లాట్ లలో చెత్తాచెదారం అడవిగా ఉండటంతో పాములు సంచారం విపరీతంగా పెరిగింది. ఇండ్ల పక్కన ఖాళీగా ఉన్న ప్లాట్లు ఉండటంతో పిచ్చి మొక్కలు వేపుగా పెరిగి అడవిని తలపించే విధంగా ఉండటంతో పాము లు విపరీతంగా సంచారం చేస్తూ ఉన్నాయి. రాత్రి సమయంలో పాములు బయటికి వచ్చి రోడ్లు మీద దర్శనం ఇవ్వటంతో పాటు ఇండ్లలోకి కూడా వచ్చి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. దీంతో పాములు సంచారం విపరీతంగా పెరిగి ఆరు బయటకు వచ్చి భయంకరమైన సర్పాలు కనిపించటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత కొంతకాలం క్రితం రైల్వే కాలనీలోని ఓ వ్యక్తిని కూడా పాము కాటేయటంతో ఆసుపత్రికి వెళ్లి వైద్య సేవలు అందుకొని ప్రాణాపాయం నుంచి బయటపడ్డ సంఘటనలు కూడా నెలకొన్నాయి. అసలే రైల్వే కాలనీలోని రోడ్డు నెంబర్ ఒకటి రెండు మూడు ఆనుకొని ఉన్నటువంటి ఇతర రోడ్లు వర్షం వస్తే బురదమయంగా మారి రోడ్లన్నీ గుంతలు గుంతలో ఏర్పడి సిసి రోడ్లు లేక సైడ్ డ్రైన్లు లేక పారిశుద్ధ చర్యలు మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ సందాగా ఒకపక్క రోడ్ల దుస్థితి ఆ విధంగా ఉండి ప్రజలు ఆవేదన పడతా ఉంటే మరో వంక ఖాళీగా ఉన్న ప్లాట్లలో కానీ వాటి పట్ల దృష్టి పెట్టకపోవడంతో పాములు తో పాటు పందులు కుక్కలు కోతులు నానా రకాలుగా ఈ ప్రాంతంలో



విపరీతంగా సంచరిస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఇప్పటికైనా ఖమ్మం నగరంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ పేరుకు నెంబర్ వన్ అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లోనే అభివృద్ధి జరిగింది తప్ప రైల్వే కాలనీ తో పాటు పరిసర ప్రాంతాల రోడ్లు అధ్వానంగా ఉండటంతో ఎప్పుడు మంజూర అవుతాయని వాటిని పట్టించు చుకునే వారు ఎవరని అప్పుడప్పుడు దగ్గర్లో కొన్ని రోడ్లు మంజూరయ్యాయని చెబుతున్నప్పటికీ అవి కూడా ఇంకా ప్రారంభించకపోవడం ఈ ప్రాంతాన్ని పట్టించుకో కపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక మార్లు ప్రజాప్రతినిధులను అధికారులను అభివృద్ధితో పాటు పారిశుద్ధ చర్యలు చేపట్టి ఈ ప్రాంతంలో ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలని ప్రజల యొక్క ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈ ప్రాంత వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.